## గ్రామీణ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నారాయణరావుపేట మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.14 కోట్ల 55 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపా రు. సోమవారం అయన మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా మట్టి రోడ్లుగా ఉన్న నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్ నుంచి నారాయణరావుపేట 4 కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 99 లక్షలు, మాటిండ్ల నుంచి జిల్లెల చివరి వరకు 2 కిలో మీటర్లు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్ల 73 లక్షలు, మల్యాల నుంచి నారాయణరావుపేట మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు 4 కిలో మీటర్లకు రూ.4 కోట్ల 27 లక్షల చొప్పున నిధులు మంజూరు వచ్చినట్లు మంత్రి హరీష్‌రావు వివరించారు. గుర్రాలగొంది గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి అలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. ఒక కోటి 5 లక్షలు, నారాయణరావుపేట నుంచి బంజేరుపల్లి బుగ్గరాజేశ్వర స్వామి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 1.50 లక్షల చొప్పున నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## నీటి సరఫరా బిల్లులు మంజూరు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి , జనవరి 9, ప్రభాతవార్త:** ప్రజాల దాహార్తిని తీర్చడానికి అధికారుల ఆదేశాల మేరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మూడు సంవత్సరా లు గడుస్తున్న దానికి సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు అందలేదని, తక్షణమే నీటి సరఫరా బిల్లులు మంజూరు చేయాలని జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ట్యాంకర్ల యజమానులు జిల్లా అదనపు కలెక్టర్ రాజ ర్షి షాను కోరారు. సోమ వారం సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. 2019-2020లో ప్రజల దాహార్తిని తీర్చడానికి అధికారుల ఆదేశాలతో కరోనా సమయంలో వ్యేయ ప్రాయాసాలకు ఓర్చి నీటి సరఫరా చేసిన సంబంధిత అధికారులు ఎప్పటివరకు బిల్లులు మంజూరు చేయలేదని, ఇకనైనా బిల్లులు మంజూరు చేయాలని వారు వినతిపత్రంలో అదనపు కలెక్టర్‌ను కోరారు.



మార్కెట్ కమిటీ పాలక మండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ విజితవేణుగోపాల్‌రెడ్డి

## త్వరలోనే సమీకృత మార్కెట్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

**మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక కృషితో సిద్దిపేట సమీకృత మార్కెట్ యార్డుకు దేశ స్థాయిలో అత్యుత్తమ మార్కెట్‌గా గుర్తుంపు రాబోతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇటీవలే ఎప్ఎస్ఎస్ఎఐ ప్రతినిధుల బృందం సిద్దిపేట సమీకృత మార్కెట్‌ను సందరి ్శంచి మార్కెట్‌లో చేపడుతున్న పరిశుభ్రత, ఇతర సౌకర్యాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు కృషితో దేశ స్థాయి గుర్తింపు రాబోతున్న సందర్భంగా చైర్మన్‌తో పాటు పాలక మండలి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మాణం చేసినట్లు వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు మూడు రోజుల్లోనే రైతులకు డబ్బులు చెల్లించి ఇతరులకు అదర్శంగా నిలిచామన్నారు. బిఆర్ఎస్ సర్కారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని నిదర్శనమన్నారు. కాగా మున్సిపాలిటీకి చెల్లించాల్సిన టాక్స్ బకాయి ఉన్న రూ.64 లక్షల చెల్లించినట్లు తెలిపారు. సమావేశంలో పాలక మండలి వైస్ చైర్మన్ గంప రామచంద్రారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దరిపల్లి శ్రీను, కనకయ్య, సంతోష్, కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులను చట్టం నుంచి రక్షించడానికే సీసీ కెమెరాలు

**జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత**



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ శ్వేత

**అక్బర్‌పేటభూంపల్లి, జనవరి 9, ప్రభాత వార్త:** ప్రజల రక్షణ గురించి పోలీసులు ఎల్లవేళాలా పనిచేయడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. మంగళవారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 20 కెమెరాలను ప్రాంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడం వలన నేరం చేయడానికి నేరస్తులు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లా మొత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలో ఎక్కడ నేరం చేసిన సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించి గత సంవత్సరం చాల నేరాలు ఛేదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, కుల సంఘాల నాయకుల సహాయ సహకారాలతో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల కష్టపడ్డ సోమ్ముతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగతుందన్నారు. అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడుతాయన్నారు. సీసీ కెమెరాలు 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరింత భద్రత కల్పించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలతో అపరచిత వ్యక్తుల కదలికలను కనిపెట్టవచ్చన్నారు. అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులను, వ్యాపారస్తులను అభినంధించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్, దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ, మిర్‌దొడ్డి ఎస్ఐ శ్రీధర్ గౌడ్, భూంపల్లి ఏఎస్ఐ బిక్యా నాయక్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వ్యాపరస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు తగ్గించడానికి సీసీ కెమెరాలు దోహదం

**మిరుదొడ్డి, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లా వేళాల పని చేయడం జరుగుతుందని సిద్దిపేట సీపీ ఎస్.శ్వేత అన్నారు. మిరుదొడ్డిపోలీసు స్టేషన్‌లో 20, భూంపల్లి పోలీసు స్టేషన్‌లో 20 సీసీ టీవీ కెమెరాలను అమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణనే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 499 గ్రామాల్లో, 5 మున్సిపాలిటీల్లో నేను సైతం కమ్యూనిటీ ద్వారా 8353 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అన్ని సీసీ కెమెరాలకు జియో టాకింగ్ చేయడం జరిగిందన్నారు. నేరాలను తగ్గించడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లా వేళాల పని చేయడం జరుగుతుంది. జిల్లాలో ఎక్కడ నేరం చేసిన సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టి గత సంవత్సరం చాలా నేరాలు ఛేదించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల పుటేజ్ వలన కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో నిఘా సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర వహిస్తాయన్నారు. సీసీ కెమెరాలు 24 గంటలు 365 రోజులు నిరంతరం పని చేస్తాయన్నారు. ప్రజల పోలీసు మధ్య సమన్వయంతోనే నేరాలు నియంత్రణ సాధ్యపడుతుందన్నారు. మిరుదొడ్డి, భూంపల్లి పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులను అమె అభినందించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు మహేందర్, కృష్ణ, శ్రీధర్‌గౌడ్, బిక్యా నాయక్ పాల్గొన్నారు.



సీసీ టీవీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీపీ శ్వేత

## గుమ్మడిదలలో భారీ భూకుంభకోసం!



అనంతరంలోని ప్రభుత్వ భూమి

**బై నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయాలని వత్తిళ్లు**

**కోట్ల రూపాయల ప్రభుత్వ భూమికి ఎసరు**

**సమగ్ర దర్యాప్తునకు స్థానికుల డిమాండ్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలం, అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో భారీ భూకంభకోణం వెలుగు చూసింది. స్వయంగా అధికార పార్టీకి చెందిన నాయకులే ఈ భూకుంభకోణంకు పునాది రియల్టర్ల స్థానిక నాయకులతో కలసి క్రయ విక్రయాలకు దారి అనంతరం గ్రామ పంచాయతీ స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలోని సర్వే నెంబర్ 173లోని మొత్తం 59.19 ఎకరాల్లో సర్వే నెంబర్ 174లో 110.21 ఎకరాల ప్రభుత్వ పరంపోవు భూమి ఉంది. మొత్తం 172 ఎకరాల ఎకరాల్లో కొంత ప్రభుత్వ అసైన్ ల్యాండ్‌ను గ్రామ పని బాటలకు సంబంధించిన వారికి సుమారు 20 మందికి ఒక్కొక్కరికి ఎకరం 1.5 చొప్పున వివిధ అవసరాల నిమిత్తం కేటా యించారు. అయితే వారికి పాత పాస్ బుక్స్, పహానిలో ఉన్నప్పటికీ ధరణి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంట్రీ కాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో నర్సాపూర్ తాలూకా జిన్నారం మండలంగా ఉన్నప్పుడు బై నెంబర్లతో కొంత భూభాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారు. రిజిస్ట్రేషన్ గానీ మిగిలిన భూమిని ఎకరాకి మూడు లక్షలు చొప్పున ప్రస్తుతం కస్తులో ఉన్న రైతుల వద్ద దళారులు తీసుకొని అధికారులకు డబ్బులు ఆశ చూపుతూ రిజిస్ట్రేషన్ బై నెంబర్లతో చేయుమని పై అధికారులతో బెదిరింపులకు గురి చేస్తున్నారని విశ్వాసనీయ సమాచారం! అక్కడ ఎకరం సుమారు ఐదు కోట్ల రూపాయల విలువైన భూమి మొత్తం విలువ సుమారు 860 కోట్ల విలువైన భూమి జాతీయ రహదారికి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, మహా నగరానికి కూత వేటు దూరంలో ఉన్నందున ఒక్కడి భూమికి అంతటి విలువ సంతరించుకుంది. ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు, పెట్టుబడిదారులు, ఆసరాగా చేసుకున్నారు. ఇక్కడ ఈ సర్వే నెంబర్లు ఇప్పటికే అనేక అక్రమ నిర్మాణాలు వెలిశాయి. పరిశ్రమలు, ప్రహరీలు, రోజువారి కమర్షియల్ నిర్మాణాలు, తోటలు, గోడౌన్లు, ఇలా ఎన్నో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. రైతులకు, పేదలకు, డబ్బు ఆశ చూపుతూ మాయమటాలతో బుడిడీ కొట్టించి పారిశ్రామికవేత్తలకు అధిక మొత్తానికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ కానీ మిగిలిన భూమిని బై నంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి పరిశ్రమవేత్తలకు అమ్మి సొమ్ము చేసుకోవాలని రాజకీయ పలుకుబడి చొరవ తీసుకొని సాగు చేసుకునే రైతులకు పక్కా పట్టా పాస్పుక్కులు ఇచ్చి మిగిలిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని రైతులు కోరుచున్నారు. గుమ్మడిదల తాహసిల్దార్ సుజాత వివరణ కోరగా గతంలో ఈ భూమిపై బై నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసినట్లు తమ దృష్టిలో ఉందని ఈ భూమికి సంబంధించిన అంశమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.



అక్రమ నిర్మాణాలు



ప్రభుత్వ భూమికి సంబంధించిన పహాని

## రెండవ విడత కంటి వెలుగును విజయవంతం చేయాలి

**వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఈ నెల 18వ తేదీ నుండి నర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికా రులు కలిసిగట్టుగా నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం మనోహరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్‌లో రెం డవ విడత కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎవరు కూడా దృష్టి లోపంతో బాధ పడకూడదన్న ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటి విడతలో 1 కోటి 54 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల మంది ఉచితంగా కళ్లద్దాలను అందించడం జరిగిం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 తేదీ నుండి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని 250 కోట్ల రూపాయలతో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గాను 1500 బృందాలు 100 రోజుల పని దినాల్లో ఉద యం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిం చుకో వడం జరిగిందన్నారు. ప్రతి క్యాంపులో 1 మెడికల్ అధికారి, 1 ఆప్తమాలజిస్ట్, 2 ఏఎన్ఎంలు, 3 ఆశాలు, 1 డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని తెలిపారు. క్యాం పుల వద్ద ఏర్పాట్లకు ప్రతి రోజూ 1000 రూపాయల చొ ప్పున పంచాయితీలకు, మున్సిపాలిటీలకు ముందుగానే విడుదల చేయడం జరుగుతుందని, దీనిని పూర్తి స్థాయి లో వినియోగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. పూర్తిగా ఆన్‌లైన్ స్క్రీనింగ్, కంప్యూటరైజ్డ్ ఐ టెస్ట్‌ను నిర్వహించడం జరుగుతుందని, కంటి వెలుగు బృందా లకు ఇప్పటికే ఎల్.వీ. ప్రసాద్, డా. సరోజిని దేవి కంటి ఆసుపత్రుల్లో శిక్షణ కూడా అందివ్వడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారని పూర్తి సమాచారాన్ని ప్రజలకే చేరేలా చూ డాలని అన్నారు. కార్యక్రమ నిర్వహణపై గ్రామ పం చాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో మండల పరిషత్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచి, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. శిబిరంలో కంటి పరీక్షలు పూర్తయిన వెంటనే రీడింగ్ అద్దాలను అందించడం జరుగుతుందని, ప్రిస్క్రిప్షన్ అద్దాలను శిబిరం నుండే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయ డం జరుగుతుందని, 15 రోజుల్లో అద్దాలు కంపె నీల నుండి శిబిరాలకు వస్తాయని, ఆశా, ఏఎన్ఎంల ద్వారా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందు కోసం 60 లక్షల రీడింగ్ అద్దాలన, ప్రిస్క్రిప్షన్ అద్దాలను అందించనున్నామని అన్నారు. మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపల్ వార్డు ల్లో 4,72,802 మందికి కంటి పరీక్షలు నిర్వహిం చుటకు 544 శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం 40 బృందాలతో పాటు అదనంగా మరో ఐదు బఫర్ బృందాలను సిద్ధంగా ఉంచుతున్నామని అన్నారు. కంటి శిబిరాలు నిర్వహించే తేదీ ఫ్లెక్సీలు ప్రద ర్శించడంతో పాటు, వాహనం ద్వారా ప్రచారం చేయా లని, దండోరా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమ లత శేఖర్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**మెదక్ , జనవరి9 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండలం చిన్న శివునూర్ గ్రామానికి చెందిన చందు సాహెబ్‌కి చిన్న శివునూర్ గ్రామ శివారు సర్వే నెంబర్ 380లో మా తండ్రి పేర 15 ఎకరాల 29 గుంటల వ్యవసాయ భూమి ఉందని, మా తండ్రి చనిపోయిన తరువాత వేరే వాళ్లు అట్టి భూమిని ఆక్రమించుకుంటున్నారని, కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా, చట్ట ప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయాలని రామాయంపేట సీఐకి సూచించారు. అలాగే నర్సాపూర్ గ్రామానికి చెందిన గోరేబి తన చిన్న కొడుకు నా ఇంట్లో నసున్న ఉండనీయకుండా నన్ను బయటకి వెళ్లగొట్టాడని, దీంతో ఎక్కడ ఉండాలో తెలియడం లేదని, కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా, చట్ట ప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయాలని నర్సాపూర్ సీఐకి సూచించారు. జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగింది.

## దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ నెం.1

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్-1గా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సోమవారం తూప్రాన్, మల్కాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. రైతులకు రైతుబీమా, రైతుబంధు అందుతుందన్నారు. తూప్రాన్‌లో టోల్‌గేట్ సమీపంలో రూ.4.98 కోట్ల వ్యయంతో వ్యవసాయ గ్రెన్ మార్కెట్ యార్డును ప్రారంభించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా చెప్పారు. రైతులు పండించిన పంటకు సరైన మార్కెట్ లేని పరిస్థితిలో మూడు మార్కెట్‌లను నిర్మించుకున్నామని చెప్పారు. రైతులకు ఉచిత కరెంటు, సాగునీరు అందించడంతో పాటు వేల కోట్ల రూపాయలు రైతుబంధు ద్వారా జమ చేశారన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 98వేల మంది రైతులకు రైతుబీమా అందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తున్నామని, ఎండాకాలంలో కూడా హల్దీవాగు చెక్‌డ్యాంలపై నుండి మత్తడి దూకుతుందని చెప్పారు. కరోనా కష్టకాలంలో ఉద్యోగుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి రైతులకు రైతుబంధు వేసినట్లు చెప్పారు. అదేవిధంగా వృద్ధులకు ఆసరా పెన్షన్లు, పేదింటి అడబిడ్డలకు కళ్యాణలక్ష్మి అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 13 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న జీడిపల్లి, కాళ్ళకల్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి గ్రామ భూనిర్వాసితులకు 374 ఇళ్ళ పట్టాలు అందజేశామన్నారు. అలాగే తూప్రాన్ మున్సిపాలిటీకి 22 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మల్కాపూర్ గ్రామంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మల్కాపూర్‌లో 80 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, 29 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనం, రూ.75 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్, రూ.32 లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా యావాపూర్ నుంచి మల్కాపూర్ వరకు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బి లింక్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాగా మల్కాపూర్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి 2018 ఆగస్టు 15న ప్రారంభించగా రెండవ విడత కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఈనెల 18న ప్రారంభించనున్నట్లు తెలిపారు. గడిచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో మల్కా పూర్‌లో 27 కోట్ల 56 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, రమేష్, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ శ్యాంప్రకాశ్‌లతో పాటు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్‌గౌడ్, జెడ్పి చైర్మన్ హేమలతశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

### తూప్రాన్‌లో భారీ ర్యాలీ

రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు తూప్రాన్ పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మున్సిపాలిటీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి హరీష్‌రావు పాల్గొనగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు.

## మన ఊరు మన బడిని పకడ్బందీగా నిర్వహించాలి

**స్టేట్ టీం జాయింట్ డైరెక్టర్ ఉషారాణి**

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మన బడి కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని స్టేట్ టీం జాయింట్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నా రు. సోమవారం మండల పరిధిలోని రుస్తుంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను స్టేట్ టీం జాయింట్ డైరెక్టర్ ఉషారాణి అకస్మికంగా తనికీ చేశారు. ఈ పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో నడుస్తున్న పనులను మరియు తొలిమెట్టు కార్యక్రమాన్ని, మధ్యాహ్న బోజనాన్ని ఆమె పరిశీలించారు. అంతేగాక రుస్తుంపేట పాఠశాలలో ని ఉపాధ్యాయుడు రేగన్‌నాయుడు బోధిస్తున్న మ్యాథ్స్ క్లాస్ ను పరిశీలించి సంతృప్తి వ్యకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం పై ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు శ్రద్ధ వహించాలన్నారు. ఈ మేరకు మన ఊరు మనబడి పనులు, మధ్యాహ్న బోజనం బాగున్నాయని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా మన ఊరు మన బడి పనులు మార్చి నెల వరకు పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో నిధులు ల్యాప్స్ అయ్యే అవకాశాలున్నాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలోస్టేట్ టీం జాయింట్ డైరెక్టర్ ఉషారాణి తో పాటు జిల్లా విద్యాధికారి రమేశ్, మండల విద్యాధికారి బుచ్యానాయక్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి చంద్రశేఖర్ ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను పరిశీలిస్తున్న స్టేట్ టీం జాయింట్ డైరెక్టర్ ఉషారాణి, డిఇఓ రమేశ్ ఎంఇఓ బుచ్యానాయక్ తదితరులు


విద్యార్థుల అభ్యాసనసామర్థ్యాలను పరీక్షిస్తున్న ఉషారాణి, రమేష్‌కుమార్

## మంగళపర్తి ఉన్నత పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి, డీఈవో రమేష్‌కుమార్

**వెల్దుర్తి, జనవరి 9 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని మంగళపర్తి ఉన్నత పాఠశాలను సోమవారం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక తగరతులు, వార్షిక పరీక్షల గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఈ సారి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో గతంలో వచ్చి ఫలితాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాగౌడ్, శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్, నోడల్ అధికారి సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధనూర పాఠశాలలో గణితంపై అవగాహన


గణితంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జనవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధనూర ఉన్నత పాఠశాలలోని సోమవారం విద్యార్థులకు గణితంపై గణిత అష్టావధాని చంద్రయ్య అవగాహన కల్పించారు. అంకెలతో గారడి గణిత చిట్కాలు, సులభ పద్ధతిలో గణిత చతుర్విధ ప్రకియలు, గణితంలో ఆటలు ఓరల్ క్యాలుక్యులేటేడ్ మెథడ్‌పై విద్యార్థులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య, ఉపాధ్యాయులు కిరణ్‌లత, ప్రభాకర్, శ్రావణ్‌కుమార్, రమేష్, నుస్రత్‌బేగం ఉన్నారు.

## శివ్వంపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి


చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితాలక్ష్మారెడ్డి

**మెదక్, జనవరి 9 (ప్రభాతవార్త):** శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు పర్యటించడం జరిగింది. మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరిగిన బిజిలీపూర్ సర్పంచి చిట్యాల లక్ష్మీ మనువడి పుట్టు పంచెల కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలు చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా చాకరిమెట్ల దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం గోమారం గ్రామంలోని శివాలయంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వాముల ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, నాయకులు షేక్ అలీ, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు


పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

**మెదక్, జనవరి 9 (ప్రభాతవార్త):** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామం లోని ప్రభుత్వపాఠశాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు సందర్శించి జరుగు తున్న విద్యాభ్యాసాన్ని పరిశీలించడం జరిగింది. మనఊరు-మనబడి పను లపై, అదేవిధంగా తొలిమెట్టు కార్యక్రమంలో రాష్ట్రబృందం జాయింట్ డైరె క్టర్ ఉషారాణి సోమవారం పిల్లుట్ల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిపై పరిశీలించడం జరిగింది. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా తర గతి బోధనాభ్యాస ప్రక్రియను, విద్యార్థులు వ్యక్తిగత అభ్యసనంను పరిశీ లించారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు రాఘవేంద్రప్రసాద్ అందించిన ఇంగ్లీష్ క్లాస్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మన ఊరు-మన బడి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి బుచ్చానాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్, ఎంఈవో బుచ్చానాయక్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, స్థానిక సర్పంచి పెద్దపులి రవి, ఎస్ఎంసీ చైర్మన్ వంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మరకత మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలో గల శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మరకత మల్లిఖార్జునస్వామి జాతర ఉత్సవాలను నర్సాపూర్‌యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తున్నాయి. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఈ జాతరలో పాల్గొని మరకత మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎల్లప్పుడు సుఖసంతోషాల తో ఉంచాలని అందరిని చల్లంగా చూడాలని ఆ దేవున్ని వేడుకున్నారు. శ్రీ మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న వారు నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ తో పాటు ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, వెల్మెకన్నె సర్పంచ్ కాజిపేట రాజెందర్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ లు లత రమేశ్‌యాదవ్, సునీతబాల్‌రెడ్డి, బుచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్, ఎరుకలి యాదగిరి. బిజెపి మండల నాయకులు బాదెకృష్ణ, సంగమేశ్వర్, బపవ రాజు, నీరుడి చంద్రయ్య, శ్రవణ్‌యాదవ్, దేవేందర్‌యాదవ్ తదితరులు ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొని శ్రీ మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానాన్ని స్వీకరించారు.


మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

# వైభవంగా మరకత మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు

### మల్లికార్జునస్వామికి పూజలు చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మరకత మల్లికార్జునస్వామి జాతర ఉత్స వాలు నర్సాపూర్ యాదవ సంఘం అధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతర ఉత్సవాలకు నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు దేవునికి సమర్పించె వస్తువులు గంపలు ఇతర వస్తువులను ఎదుర్కొని బాజబజంత్రీలతో తరిలి వెళ్లారు. శ్రీ మల్లికార్జునస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ జాతర ఉత్సవాల్లో బాగంగా శ్రీమల్లి కార్జునస్వామి కళ్యాణం, అగ్నిగుండాలు ఘనంగా నిర్వహించగా సాయంత్రం మహిళలు బోనాలను ఊరేగించారు. యాదవ సంఘం సభ్యులు మహిళలు భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉండి ఈ మల్లిఖార్జునస్వామి జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పాల్గొని అన్నదనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మా రెడ్డి లు మాట్లాడుతూ నర్సాపూర్‌లో శ్రీ మరకత మల్లికార్జున స్వామి జాతరను యాదవసంఘం సభ్యులు ఘనంగా నిర్వహించడం అభినందనీయ


మల్లిఖార్జునస్వామికి పూజలుచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

మన్నారు. ప్రజలను ఎల్లపుడు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉంచాలని అదేవిదంగా పం టలు సమృద్ధిగా పండి అందరిని చల్లంగా చూడా లని వారు ఆ మల్లికార్జునస్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మాచునూరి మల్లేష్‌యాదవ్, జిల్లా కోఆప్షన్‌సభ్యులు మన్సూర్, జడ్‌పిటీసి బాబ్యానాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, టిడిపి అసెంబ్లీ ఇంచార్జీ హన్మంతు వెంకటరమణారావు, పంబళ్ళ బిక్షపతి, రమేశ్ యాదవ్, శ్రీశైలంయాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, దేవేందర్‌యాదవ్, సుధీర్‌రెడ్డి, నాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్, రాకేశ్‌గౌడ్, మాణయ్య వెంకటేశ్‌యాదవ్, సురేశ్‌యాదవ్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న సాయిచరణ్‌దాస్

## సాయిచరణ్‌దాసుకు ఐకాన్ 2023 అవార్డు ప్రదానం

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను కరీంనగర్ లోని ఫిల్మి భవన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాహిత్య రంగానికి ఎంతగానో తోడ్పడిన సిద్దిపేటకు చెందిన కవి రచయిత మణిపూసల వేమన బిరుదాంకితులు వేముల శ్రీ వేమన చరణ్‌సాయిదాస్‌ను జాతీయ సేవా పురస్కారం ఇండియన్ ఐకాన్ అవార్డు 2023 ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకుఉల వి.అర్. శ్రీనివాస్‌రాజు, జయశ్రీ, కృష్ణవేణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌కు పక్కా భవనం నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపాకలోని ఎస్సీ బాలుర హస్టల్‌కు సొంత భవనం నిర్మించాలన్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో హాస్టల్ కొనసాగుతుందని అద్దె భవనంలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కొండపాక మండల బాధ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకిలో మహాశివరాత్రికి టెండర్లు పూర్తి


కేతకిలో మహాశివరాత్రికి టెండర్లను నిర్వహిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 9, ప్రభాతవార్త:** రానున్న మహాశివరాత్రి పర్వదినా లను పురష్కరించుకుని ఝరాసంగంలో కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే ముస్తాబు కార్యక్రమాలను పురష్కరించుకుని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సోమవారం టెండర్లు నిర్వహించారు. విద్యుత్ దీపాల అలంకరణ ఝరాసంగం గ్రామానికి చెందిన అనిల్ కుమార్, సంగమేశ్వర్, చలువ పందిరిని కోహీర్ మండలానికి చెందిన సాయికుమార్‌లు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్, పాలక మండలి బాధ్యులు జి నాగన్న, లక్ష్మయ్య, ఎంపి నాగన్న, మల్లికార్జున్ పాటిల్, మొగులయ్య, సిద్దన్న పాటిల్, నారాయణరెడ్డి, బస్వరాజన, బసయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**శామీర్‌పేట, జనవరి 9, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ (16వ వార్డులో)ని మహాలక్ష్మి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు తూం కుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు శంకుస్థాపన చేశారు. సోమ వారం ఉదయం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో 16వ వార్డు పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనే జీ నిర్మాణ పనులు 16వ వార్డు కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్ తో కలిసి చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్‌లు పేర్కొం టూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు 30లక్షల రూపాయలు మంజూరు కావటంతో పనులు చేపట్టటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపా రు. మురికినీటి సమస్యను పరిష్కరించటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జైతురామ్‌నాయక్, కౌన్సిలర్లు ఇ.ఉమశ్రీనివాస్, పి.నర్సింగ్‌రావుగౌడ్, పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**పరిగి జనవరి9,ప్రభాతవార్త :**

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయుల సమస్యలు సాధించే విధంగా ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పిఆర్‌టియుటిఎస్ 2023 కుల్కచర్ల మం డల శాఖ క్యాలెండర్, ఉపాధ్యాయుల ఐడెంటి కార్డుల ఆవిష్క రణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పరిగి శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. అదే విధంగా క్యాలెండరులు, ఐడెంటిటి కార్డుల కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యు టిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్‌నాథ్, కుల్కచర్ల మండలం ఎంపిపి సత్తెమ్మ, జడ్పిటిసి రాందాస్, మండల విద్యాధికారి హాబిబ్ అహ్మద్, వివిధ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పిఆర్‌టియుటిఎస్ కుల్కచర్ల మండల శాఖ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

### ఎంపిపి సుగుణ

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని ఎంపిపి సుగుణ అన్నారు. సోమవారం దర్గాలో గధ నిధులతో ముదిరాజ్ కుల సంఘం భవనానికి సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి ఆమె భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలబోయిన వినోద, పిఆర్ ఎఈ తిరుపతి రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మైలారం శ్రీనివాస్, అత్మ కమిటీ డైరెక్టర్ చెప్యాల చిరంజీవి, నాయకులు గంగధర్, సిఏ అరుణ, వార్డు సభ్యులు మాధవి, అనిల్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, నాగరాజు, కిష్టయ్య, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి కుర్చీలు అందజేత

**రాయపోల్, జనవరి 9, ప్రభాతవార్త :** తహసీల్దార్ కార్యాలయానికి రాయపోల్ మండల పరిధిలోని గొల్లపల్లి సర్పంచ్ గొల్ల శేకవ్వ కనకయ్య కుమారుడు గొల్ల దివాకర్ జ్ఞాపకార్థం 20 కుర్చీలను సోమవారం అంద జేసారు. అలాగే మండల పరిధిలోని పెద్ద అరెపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు నర్సింలు 15 కుర్చీలను అందజేసారు.

## రక్తదానం చాల గొప్పది : జడ్పీటీసీ యాదగిరి

**రాయపోల్, జనవరి 9, ప్రభాతవార్త :** రక్తదానం చాలా గొప్పదని జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామానికిచెందిన కారుపాకుల వల్లవ్వ ప్రమాదవశాత్తు జారిపడం తో నడుములోని ఎముక విరగడంతో ఆత్యవసరంగా ఆపరేషన్ చేయడానికి రక్తం తక్కువ గా ఉందని డాక్టర్లు చెప్పడంతో ఫోన్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పీటీసీ యాదగిరి సోమవారం ఆస్పత్రికివెళ్లి రాక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దత్తగిరి ఆశ్రమంలో శతకవి సమ్మేళనం

### -ఘనంగా సాగుతున్న పెద్దప్ప శతజయంతి ఉత్సవాలు



బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో శతకవి సమ్మేళనం నిర్వహిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామం లోని దత్తగిరి ఆశ్రమంలో దత్తగిరి మహారాజ్ (పెద్దప్పగారు) శతజయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వంద రోజుల పాటు పెద్దప్పగారి శత జయంతి ఉత్సవాలను ఆశ్రమంలో కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శతకవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ ములుగు అంజయ్య (శతావధాని) సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సామాజిక సత తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్, విశిష్ట అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య భాగయ్య, విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ సహాయ కార్యదర్శి సత్యంజీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత దేశం మహోన్నతమైనదని, వేద, కర్మ, పుణ్య, ముక్తి భూమిగా భారత దేశాన్ని అభివర్ణించారు. ప్రపంచానికి భారత దేశం మార్గదర్శనంగా ఉండబతోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా శ్రీరాముడిని స్మరించుకోవాలని సూచించారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి విజయం సాధించాలి

**పరిగి జనవరి9,ప్రభాతవార్త :**

విద్యార్థులు శ్రద్ధగా చదివి విజయం సాధించాలని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పరిగి మున్సిపల్ కేంద్రం తుంకు ల గడ్డలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల జిల్లా వ్యాప్తంగా జరిగిన పాటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు. అదే విధంగా విద్యార్థులకు దుప్పట్లు, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చద వి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చా లని ఎమ్మెల్యే తెలియ జేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ము కుంద అశోక్ కుమార్, ఎంపిపి కరణం అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్, వై.సుమతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పష్టత ఇవ్వాలి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రం లోని తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తుం దని అన్నారు. గ్రామాల్లో ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలాలు లేని వారికి 120గజాల స్థలం కేటా యించాలని పెర్కొన్నారు. ఇళ్లు స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలిపారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు మంజురు చేయాలని తెలిపారు. ప్రతి నెల రేషన్ బియ్యం ఆరు కిలోలు ఇచ్చేవారు ప్రస్తుత నెల మాత్రం 5కిలోలు ఎందుకు ఇస్తున్నారో తెలుపాలని ఆయన అన్నా రు. ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలను త్వరగ పరిష్కరించాలని అన్నారు. బదుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరకాస్తు చేసుకున్నవారందరికి ఇళ్లు మంజురు చేయాలని అన్నారు. లేని యెడల ఎర్రజెండాలు పాతి భూ అక్రమనకు దిగుతామని హెచ్చరించారు. గ్రామాల్లో ఉన్న భూములను వెంటనే సర్వే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సుధాకర్, మంజుల, చెన్న య్య, బాల్‌రాజు, చిన్నయ్య, రాజు, రామలమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన ముస్లిం నాయకులు

**వెల్దుర్తి, జనవరి 9 ప్రభాతవార్త:** మండలానికి చెందిన కొందరు ముస్లిం నాయకులు సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని కలి శారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు నుండి మండలంలో వివిధ అభివృద్ధి పనుల కోసం 49 లక్షల రూపాయలు మంజూరయ్యా యని, ఈ వివరాలను ముస్లిం నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి తెలియజేశారు. అలాగే పలువురికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మైనారిటీ సామాజిక భవన నిర్మాణానికి 5 లక్షలు, హజ్రత్ సయ్యద్ వద్ద దర్గా నిర్మాణానికి 6 లక్షలు, ఖబ్రస్థాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు, దర్గా ప్రహరీ గోడ నిర్మాణానికి 6 లక్షలు, అంగడిపేటలో ప్రహరీ గోడ నిర్మాణానికి 6 లక్షలు, 8 లక్షలు, ఎంపీడీవో కార్యాలయం ముందు గల ఖబ్రస్థాన్ ప్రహరి గోడ నిర్మానానికి 8 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మదర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కుకునూర్ గ్రామంలో దర్గా ప్రహరీగోడ నిర్మాణానికి 6 లక్షలు మంజూర య్యాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆమిద ఆంజనేయులు, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జిమ్లా నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రారెడ్డితో పాటు జమాల్, రషీద్, జైనోద్దీన్, నజీబ్, కలీమ్, ఖాజా, నసీరోద్దీన్ పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త :** ఈనెల 13, 14 తేదీల్లో జరగ నున్న 5వ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహసభలను విజయవంతం చేయా లని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవి అన్నారు. సోమవారం నర్సా పూర్ బాలికల ఉన్నత పాఠశాలలోఈ మహ సభలకు సంబందిచిన గోడ పత్రికను జిల్లా కార్యదర్శి కె.రవి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉపా ధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, పాఠశాలలో మౌళిక వసతులను కల్పించాలని సర్వీస్ పర్సన్ ను నియ మించాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఈ మహసభల్లో తీర్మా నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరిలి వచ్చి ఈ మహ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు రవి, విశాలాక్షి, మండల అధ్యక్షులు గణేశ్, ఉపాధ్యక్షులు డాకియా, మహిళా ఉపాధ్యక్షురాలు ఆశ్రషాహీన్, ప్రధాన కార్యదర్శి నాగూల్‌మీరా, కోశాధికారి రాజు, కార్యవర్గ సభ్యులు రమేశ్‌రాజు, కళారాములు, శ్రీనివాస్, భాస్కర్, హేమ, హాజీరబేగం, జయశ్రీ, ఇందుమతి రంజిత్, అప్పలనాయుడు, శ్రీహరి, రవిరాజు, రాజు, రాంబాబు, కిష్టయ్య, పాసా, అప్పలనాయుడు, రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

**కొల్చారం, జనవరి 9 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన వంగల సంజీవరెడ్డికి మోకాళ్ల ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,50,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకువరమని, ఆపదలోఉన్నవారిని ఆపన్న హస్తంలా ఆదుకుంటు దన్నారు. ఈసందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ చెక్కును మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గం

**మెదక్ అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త:** మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక న్యూ భారత్ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టి జగపత పటేల్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేమె యాదగిరి పటేల్, మెదక్ కోఆర్డినేట్ వీర్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వమించారు. మెదక్ జిల్లా అధ్యక్షులుగా బట్టి ఉదయ్ కుమార్ పటేల్ (మెదక్), ప్రధాన కార్యదర్శిగా గుండం శంకర్ పటేల్ (నర్సాపూర్), ఉపాధ్యక్షులుగా బాదె చంద్రం (రామాయంపేట), మెట్టు యాదగిరి (రామాయంపేట), సంయుక్త కార్యదర్శులుగా చింతల రాములు (రామాయంపేట,), బాదె బాల్‌రాజ్ (నర్సాపూర్), క్యాదర్శులుగా హర్కార్ మహిపాల్ పటేల్ (మెదక్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా దేశెట్టి లింగం పటేల్ (నిజాంపేట), కోశాధికారిగా చౌరిగారి లక్ష్మీనర్సింలు పటేల్ (కొల్చారం), జిల్లా కార్యర్గ సభ్యులుగా అల్లాడి వెంకటేష్, సింగంశెట్టి తరుపతి, గాలి మహేష్, పంతులు భూమయ్య, మల్లేశం, రాధాకిషన్, దత్తు, మంగరి సంతోష్ కుమార్, సుతారి నర్సింలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎంపీపీ సబితా రవీందర్, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, కౌన్సిలర్ అవారి శేఖర్, యువక మండలి జిల్లా కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, జర్నలిస్టుల ఫోరం జిల్లా కన్వీనర్ శ్రీధర్ పటేల్, పట్టణ అధ్యక్షులు నాగభూషణం, ఆయా సంఘాల అధ్యక్షులు బలరాం, వెంకన్న, గట్టేష్, వివిధ మండలాల కోఆర్డినేటర్లు, కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1991-92 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సోమవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ ఎస్4 ఫుడ్‌కోర్ట్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో 30 సంవ త్సరాల తర్వాత 65 మంది విద్యార్థులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, పూర్వ విద్యా ర్థులు పేర్ల శ్రీనివాస్, ఈవీఎన్.రెడ్డి, అమర రాము, రమణారెడ్డి, శ్రీను, తిరుపతి, కృష్ణమూర్తి, రాజు, ఉమాకోటేశ్వరి, పద్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

### -గజ్వేల్ ఎసిపి రమేష్

**వర్గల్, జనవరి 9 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన దారులు, రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు సాగించే వ్యాపారస్తులు సహక రించాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని గజ్వేల్ ఎసిపి మడత రమేష్ తెలిపారు. సోమవారం ప్రజ్ఞాపూర్ నుండి వంటిమామిడి వరకు రాజీవ్‌రహదారికి ఇరువైపులా వివిధ వ్యాపా రాలు చేస్తున్న వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి రమేష్ మాట్లాడుతూ రాజీవ్‌రహదారికి ఇరువైపులా వ్యాపారం చేసు కునే వారు రోడ్డును ఆక్రమించి రోడ్డుపై దుకాణాలు పెట్టవద్దని ఖాళీ ప్రదేశా లలో పెట్టుకోవాలని సూచించారు. గతంలో ప్రమాదాలు జరిగిన విలువైన ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. రోడ్డు పక్కనే దుకాణాలు పెట్టడం వల్ల వాహనదారులు రోడ్డుపై వాహనాలు నిలిపి కొనుగోలు చేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వ్యాపారస్తులు రోడ్డుకు దూరంగా వ్యాపారం చేసుకోవాలని, కొనుగోలుదారులు వాహనాలను ఖాళీస్థలంలో పార్కింగ్ చేసి కొనుగోలు చేయాలని సూచించారు. ప్రమాదాల వల్ల కుటుంబ యజమాని ప్రాణాలు పోతే ఆ కుటుంబం రోడ్డున పడాల్సివస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.


రోడ్డు పక్కన వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ఎసిపి రమేష్

# సమన్వయంతో సమస్యలు పరిష్కరిద్దాం

## సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పాండుగౌడ్



మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, జనవరి 9 (ప్రభాతవార్త):** సమన్వయంతోనే సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని ఎంపిపి పాండుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్‌హాల్‌లో ఎంపిపి పాండుగౌడ్ అధ్యక్ష తన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధి కారులు వారి నివేదికలను సభలో చదివి వినిపిం చారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామా ల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని, డబ్బులు ఇస్తేనే విద్యుత్ అధికారులు పనులు చేస్తు న్నారని, ప్రజాప్రతినిధులు ఫోన్ చేసినా స్పందించ డం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం లోని చెరువులు, కుంటలు కబ్జాలకు గురవుతున్నా యని గత సమావేశంలో సర్వే చేయించి అద్దులు ఏర్పాటుచేయాలని సూచించగా ఇంతవరకు పనులు జరగలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత చేపట్టిన కంటివెలుగును విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలతోపాటు నిలిచిపోయిన అభివృద్ధి పను లను పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని 16 మంది సర్పంచ్‌లకుగానూ ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే సభకు హాజరుకాగా మిగతా వారు గైర్హాజ రయ్యారు. సమావేశంలో జెడ్‌పిటిసి మంగమ్మరాం చంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండలఅధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్, తహసీల్దార్ భాగ్యరేఖ, సర్పంచ్‌లు నర్సింలు, గాయత్రిబాల్‌నర్సయ్య, ఎంపిటిసిలు నరేందర్, ధనలక్ష్మికృష్ణ, చైతన్యశంకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

## కంటి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ చొరవతో గ్రామాల్లోని పేదల చెంతకు కంటి వైద్యం అందనుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. సోమవారం చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈనెల 18న ప్రారంభమవుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిహెచ్‌సి వైద్యులతో పాటు కంటి వెలుగు ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ శ్రీనివాస్, ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, పిఎసిఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కనుల పండువగా రంగనాథస్వామి కళ్యాణం


స్వామి వారిని ఊరేగిస్తున్న దృశ్యం

**నంగునూర్, జనవరి 9, ప్రభాతవార్త :** ధనుర్మాసం పవిత్ర మాసమని కళ్యాణంలో పాల్గొన్నవారికి సకల శుభాలు కలుగుతాయని వైదికులు డింగరి రంగాచార్యులు, డాదూరి చరణ్‌చార్యులు భక్తులకు ఉప దేశించారు. పాలమాలకు వెంకటేశ్వరాలయంలో సోమవారం గోధా రంగనాథస్వామి కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహా లను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా పూజారులు గోధా రంగనాథస్వామి కళ్యాణ విశిష్టతను వివరిస్తూ గోధాదేవి స్వామివారిని పరిణయమాడేందుకు ధనుర్మాసంలో నెల రోజుల పాటు తిరుప్పావై అనుసంధానం చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి పార వశ్యంతో పూజలు నిర్వహించి ముక్తిమార్గం పొందాలన్నారు. అనంతరం వెంకటేశ్వరాలయ దాతృత్వ సంస్థ అధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం లో సేనాపతి రామాచార్యులు, పూజారి డింగరి విష్ణు తేజాచార్యులు, అలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు


క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న సీఐ కిరణ్

**హుస్నాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** స్వామీ వివేకానంద జయంతి, యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ క్రీడా ప్రాంగణంలో నేడు, రేపు రెండు రోజులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వ హించనున్నట్లు సీఐ ఎర్రల కిరణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం వ్యాయామ ఉపాధ్యాయులతో కలసి క్రీడాప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం సిఐ కిరణ్ మాట్లాడుతూ హుస్నాబాద్ అక్కన్నపేట, కోహెడ మండలాలకు చెందిన ఆసక్తికలిగిన క్రీడాకారులు ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌ను సం ప్రదించాలన్నారు. నేడు ప్రారంభం కాబోయో ఈ క్రీడలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ప్రారంభించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారనితెలిపారు. కార్యక్రమంలో పిఈటి నర్సయ్య, పోలీసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఎన్నిక


నూతన అధ్యక్షులకు కండువా కప్పుతున్న మండల అధ్యక్షుడు చందు

**హుస్నాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షులను ఎన్ను కున్నారు. మండలంలోని బల్లునాయక్‌తండా పార్టీ అధ్యక్షునిగా లావుడ్య బికన్, మాలపల్లి అధ్యక్షునిగా బత్తుల మల్లిఖార్జున్, కూచనపల్లి మామిడి రాజు, ఉమ్మాపూర్ బెజ్జంకి రాజు, పొట్లపల్లి కర్ర రవీందర్, మీర్జాపూర్ వేల్పుల సంపత్, బంజేరుపల్లి రిక్కల రాజిరెడ్డిలను నూతన గ్రామశాఖల అధ్యక్షులుగా ఎన్నుకుని వారికి పార్టీ కండువా కప్పి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నాయకులు పార్టీ ప్రతిష్టతను కపాడడంతో పాటు రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా కృషి చేయాలన్నారు.

**అక్కన్నపేటలో...**

అక్కన్నపేట మండలంలోని కుందన్‌వానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ గ్రామ నూతన కమిటిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా లింగపల్లి సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య తెలిపారు. కార్యక్రమంలో గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, నాయకులు మ్యాక రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దామోదర్, పర్శ రాములు, త్రిమూర్తులు, సమ్మిరెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలసీతారామన్‌ను కలిసిన ఎమ్మెల్యే

**దుబ్బాక, జనవరి 9, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి ఆర్థిక అంశాలపై దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతారామన్ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.


కేంద్ర మంత్రికి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు


మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్ రాధవేణుగోపాల్

## 17వ వార్డు అభివృద్ధిపై చిన్నచూపు : కౌన్సిలర్

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు అభివృద్ధిపై రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు చిన్న చూపు చూస్తున్నారని, ఈ వివక్ష ఇలాగే కొనసాగితే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతానని కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వార్డు అభి వృద్ధికి సహకరించడంతోపాటు నిధులు మంజూరుచేయాలని కోరుతూ చైర్మన్ కడవేర్గు మంజులరాజనర్సుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులో ఒక్క రూపాయి అభివృద్ధి పనులు జరగడం లేదని ప్రతిపక్ష బిజెపి కౌన్సిలర్‌ను కాబట్టే వార్డుపై చిన్న చూపు చూస్తున్నారని అవే దన వ్యక్తం చేశారు. యాదవ సంఘ భవన నిర్మాణానికి మున్సిపల్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఇప్పటి వరకు అతి లేదు గతి లేదన్నారు. 400 యేండ్ల చరిత్ర కలిగిన శరభేశ్వర అలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదన్నారు. వార్డులో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. శ్రీరామ కుంట శ్మసన వాటికకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ. వంద కోట్లు మున్సిపాలిటీకి కేటాయించిన విషయాన్ని అమె గుర్తు చేశారు.

## కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జడ్‌పిటిసి


మాట్లాడుతున్న జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి

జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త): మండలంలోని పాడి రైతులు అందరూ కిసాన్ క్రెడిట్‌కార్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగదేవ్‌పూర్ మండల ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు బ్యాంకుల మేనేజర్లు మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు పథకం యొక్క విధివిధానాలను వివరించారు. అదేవిధంగా ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు. పశువైద్యాధికారిణి శ్వేత మాట్లాడుతూ విజయ డెయిరీ, ముల్కనూరు, కరీంనగర్, నర్మాల్ పాల కేంద్రాలలో పాలు పోస్తున్న పాడిరైతులు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని వ్యక్తిగతంగా కానీ జెఎల్‌జి గ్రూపులుగా ఏర్పడి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, ఈ పథకం ద్వారా ఒకరికి 1.6 లక్షల క్రెడిట్ సదుపాయం అందుతుందని, ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, డిసిసిబి బ్యాంకు మేనేజర్ నాగభూషణం, ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ బిఎంసియు చంద్రశేఖర్‌రెడ్డి, మునిగడప పశువైద్యాధికారి, గజ్వేల్ విజయ డెయిరీ మేనేజర్ సిద్దేశ్వర్, సిబ్బంది శ్రీనివాస్, వివిధ గ్రామాల పాడి రైతులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## రామరాజును సన్మానించిన మున్సిపల్ చైర్మన్


రామరాజును సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):** రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజును సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి కౌన్సిలర్లతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 30 సంవత్సరాల నుండి అనేక రకాలుగా చిత్రాలు వేసి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. రాష్ట్ర స్థాయిలో మన గజ్వేల్ వాసికి కళారత్న అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు రహీం, బబ్బూరి రజిత, అల్వాల బాలేష్, నాయకులు పంబాల శివకుమార్, మామిడి శ్రీధర్, శీర్ల మల్లేశం, కో-ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, షరీఫాఉమర్, సామాజిక కార్యకర్త సాధక్‌పాషా, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ భాగ్యరేఖకు సన్మానం

**మర్కుక్, జనవరి 9 (ప్రభాతవార్త):** మర్కుక్ తహసీల్దార్‌గా భాగ్యరేఖ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టగా సోమవారం రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.


తహసీల్దార్‌ను శాలువాతో సన్మానిస్తున్న మేకల కనకయ్య


మాట్లాడుతున్న రజితవెంకన్న

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 18 నుండి మార్చి 28 వరకు కంటి వెలుగు నిర్వహించబడుతుందని, ప్రతీ రోజు వార్డుకు 2 సెంటర్లు ఏర్పాటు చేసి రెండు వందల నుండి 3వందల మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా అద్దాలతోపాటు మందులు అందజేయడం జరుగు తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం విజయవంతం అయేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, కోమటి స్వర్ణలత, బొల్లి కల్పన శ్రీనివాస్, భూక్య సరోజన, వాల సుప్రజ నవీన్‌రావు, బొజ్జ హరీష్, దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణుయాదవ్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సౌమ్య, ఆర్ఐ కృష్ణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, జాలిగం శంకర్, సృజన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు' విజయవంతం చేద్దాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు**


సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** ఈనెల 18 నుంచి నిర్వహి స్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజులరాజనర్సు అన్నారు. మున్సిపల్ కార్యాల యంలో సోమవారం కమిషనర్ రవీందర్‌రెడ్డితో కలిసి సాధారణ సమీక్ష సమా వేశం నిర్వహించి మాట్లాడారు. 18 ఏళ్ల నిండిన వారందరికీ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అద్దాలు అవసరం ఉంటే ఉచి తంగా అందించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలవరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వ హించడం జరుగుతందన్నారు. అనంతరం మున్సిపల్ ఏజెండాలో పొందు పరిచిన అంశాలను పాలక వర్గం సభ్యులు అమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి, నాయకం లక్ష్మణ్, నాయిని చంద్రం, సతీష్, సాయిఈశ్వర్‌గౌడ్, కాటం శోభరాఘురామ్, వరల కవితసురేష్, సాకి బాల్‌లక్ష్మిఆనంద్, గుడాల సంధ్య శ్రీకాంత్‌గౌడ్, ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి కంటి పరీక్షలు


మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా ఈనెల 18న నిర్వహిస్తున్న కంటివెలుగు పథకాన్ని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలందరూ కంటిపరీక్షలు కంటివెలుగు పథకం ద్వారా ఉచితంగా చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, పంచాయతీ కార్యదర్శులు పల్లె తిరుపతి, అయిలయ్య, మల్లేశం, వేణు, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్-19 బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

**మిరుదొడ్డి, జనవరి 9, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడి మ్మంటన్ అసోసియేషన్ అధ్వర్యంలో అండర్-19 బాల బాలికల జట్లని సంకల్ప్ వెల్ఫెర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ ఎంఐజీలో అదివారం ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడి మ్మంటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.భైరయ్య, కార్యదర్శి పీవీ రమణలు సోమవారం తెలిపారు.

**బాలుర జట్టు**

వేముల సిద్ధార్థ(మిరుదొడ్డి), పెద్దమాతరి తరుణ్(మిరుదొడ్డి), మద్దెల అనిల్ (మిరుదొడ్డి), మద్దెల ప్రణయ్(మిరుదొడ్డి), అనికేత్(బిహెచ్‌ఈఎల్), శశాంక్‌దేవ (బిహెచ్‌ఈఎల్), హర్శిత్(ఎంఐజీ), భరత్‌రాజ్(ఓల్డ్ ఎమ్ఐజీ), చైతన్య(ఓల్డ్ ఎంఐజీ)లు ఎంపికైనట్లు వారు తెలిపారు.

**బాలకల జట్టు**

ప్రియాంక(బిహెచ్‌ఈఎల్), తాన్య (బిహెచ్‌ఈఎల్), భవాని (బిహెచ్‌ఈఎల్), గాయత్రి(ఓల్డ్‌ఎంఐజీ), గాయత్రి(ఓల్డ్‌ఎంఐజీ), శ్రీలక్ష్మీ(ఓల్డ్‌ఎంఐజీ), నిఖిత(ఓల్డ్ ఎంఐజీ), అక్షయ(ఓల్డ్‌ఎంఐజీ), సిమ్రాన్‌బేగం(ఓల్డ్‌ఎంఐజీ), అఖిల(తెల్లపూర్) రాధిక(ఓల్డ్‌ఎంఐజీ)లు ఎంపికయ్యారని వివరించారు. ఈనెల 12 నుంచి 14 వరకు ఖమ్మం జిల్లా భువనకల్‌లో జరిగే 67వ రాష్ట్ర స్థాయి అండర్-19 బాల్ బ్యాడి మ్మంటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడి మ్మంటన్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సంకల్ప్ వెల్ఫర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరెడ్డి, సీనియర్ క్రీడాకారులు కిరణ్, శ్రీనివాస్ తదిరతులు పాల్గొన్నట్లు వారు వివరించారు.


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న చక్రధర్‌గౌడ్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బెజ్జంకి, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన గోపగోని శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడంతో బాధిత కుటుంబాని న్ని ఫస్ట్ ఫార్మర్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే తమ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడి అత్మహత్యలకు పాల్పడొద్దన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**నంగునూర్, జనవరి 9, ప్రభాతవార్త :** విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని నీటిపారుదల శాఖ విశ్రాంత సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ వీరభద్రయ్య అన్నారు. నంగునూర్ మండల పరిధిలోని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలోని ఎస్ఎస్‌సి విద్యార్థులకు సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవడానికి పేదరికం అడ్డంకి కాదన్నారు. అవకాశా లను అందిపుచ్చుకుని ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. సమయాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దారం నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, సమ్మయ్య, ప్రసన్న, రాజ్యలక్ష్మీ, దరిపల్లి ఎల్లం, రమేష్, మంజుల తడకంటి రాజు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ

**బెజ్జంకి, జనవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో గల ఆదర్శ పాఠశాలను సోమవారం ఎంపిడిఓ దమ్మని రాము సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న అహారాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో అదర్శ పాఠశాల చైర్మన్ కనగండ్ల తిరుపతి, నాయకులు లింగాల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్‌ల అందజేత

**అక్కన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామవరం గ్రామానికి చెందిన బానోతు రంగమ్మ జ్ఞాపకార్థం సోమవారం కుమారులు హెడ్ కానిస్టేబుల్ బానోతు తిరపతినాయక్, ఎస్పిడిసిఎల్ అకౌంట్ ఆఫీసర్ బానోతు సంపత్‌నాయక్ తండ్రి చేతుల మీదుగా విద్యార్థులకు గైడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్దతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ లింగాల సాయన్న, మాజీ ఎంపిసిటి నరేష్, వార్డు సభ్యులు భాస్కర్‌నాయక్, తిరుపతినాయక్, సుమన్, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, రమేష్, శ్రీనివాస్, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**అక్కన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మహ్మద్ షాబీర్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న వృక్షప్రసాదదాత, బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీమ్ జేఎస్‌ఆర్ సభ్యులువారి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ జేఎస్‌ఆర్ సభ్యులు, బిజెపి నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి


గ్రంధాలయాన్ని ప్రారంభిస్తున్న వెంకటయ్య

**మిరుదొడ్డి, జనవరి 9, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి గ్రామంలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన గ్రంధాలయాన్ని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, చైర్మన్ వడ్ల ప్రభాకర్‌తో కలిసి సోమ వారం ప్రారంభించారు. గ్రంధాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో రూమ్ టూ రీడ్ కో-అర్డినేటర్ భిక్షపతి, ఉపా ధ్యా యులు, యువకులు అయితం శ్రీనివాస్, గణేష్, సన్నిత్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన


రీజినల్ జాయింట్ కమిషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, బ్రహ్మోత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం. రామ కృష్ణారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అలయ చైర్మన్ గీస బిక్షపతి, అర్చకులు రామకృష్ణారావుకు స్వాగతం పలికి అనంతరం సత్కరిం చారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పెంపు

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుద్దెడ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం ఈ నెల 9 నుండి 13 వరకు గడువు పొడగించినట్లు ఓపెన్ స్కూల్ కో అర్డినేటర్ లక్ష్మి, అసిస్టెంట్ కో అర్డినేటర్ చంద్రభాను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఎళ్ళు నిండిన నిరుద్యోగులు, గృహిణులు, ఉద్యోగంలో ప్రమోషన్లు పొందేవారు, బడి మధ్యలో చదువు మానేసిన వారికి ఇది మంచి అవకాశం అన్నారు. మిగతా వివరాలకు 9948250886 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు

## నేడు మల్లారెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** విశ్రాంత ఉపాధ్యాయుడు, కీర్తిశేషులు గూడ మల్లారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వెలికట్ట పాఠశాలలో ఈ నెల 10 మల్లారెడ్డి స్మారకర్థం టోర్నమెంటులో భాగంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు మల్లారెడ్డి కుమారుడు భారతీయ కిసాన్ సంఘ్ సిద్దిపేట జిల్లా రెవెన్యూ ప్రముఖ్ మహేందర్ రెడ్డి తెలపారు. ఏలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని. వాలీబాల్ క్రీడకారులు, క్రీడభిమానులు పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిన్ననిజాంపేటలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**అక్బర్‌పేట భూంపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని చిన్న నిజాంపేట గ్రామంలో మెరుపుల స్వామిగౌడ్ పశువులకు మేత కోసం గడ్డి వాముని పొలం వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం తెలిపారు. సోమవారం రాత్రి గడ్డివాము ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అంధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. గడ్డివాము విలువ రూ. 50 వేలకు పైగ ఉంటుందని రైతులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## మనవడికి అప్పగించిన తాత మృతదేహం

**సంగారెడ్డి టౌన్, జనవరి 9, ప్రభాతవార్త:** గుర్తు తెలియని మృతదేహంగా ప్రభుత్వ ఆస్పత్రిలో భద్రపర్చిన మృతదేహాన్ని మనవడు గుర్తించగా పోలీసులు అప్పగించారు. పట్టణ సిఐ కథనం ప్రకారం...డిసెంబరు 10వ తారీఖున నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి అంబెలెన్సులో వ్యక్తిని తీసుకువచ్చి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ ఈ నెల 6వ తేదీన కానరాని లోకానికి చేరిపోయాడు. మృతదేహాన్ని ఆస్పత్రి మార్చురీలో భద్రపర్చగా పత్రికల్లో వార్త కథనాన్ని, ఫోటోను గమనించిన మృతుడి మనవడు మృతుడు తన తాతే అని పోలీసులకు తెలుపగా శవాన్ని మరో మారు పరిశీలించగా మృతుడు ఆనేగుడెం లక్ష్మయ్య '80) ముంద్రాయి అలియాసన మొహమ్మద్ నగర్ కౌడిపల్లి మండలం, ప్రస్తుత నివాసం గాజులరామారం, దుండిగల్ మండలం, మేడ్చల్ జిల్లాగా పేర్కొంటూ తన తాత శవాన్ని ఇంటికి తీసుకుపోయినట్లు సిఐ వివరించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు

**పాపన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్వామి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపే ఉన్నత పాఠశాల మైదానంలో యువతకు మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలలో క్రీడాకారులు తమలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని బహిరంగ పర్చుకోవాలని సూచించారు. మంగళవారం, బుధవారం రోజులలో పోటీలు కొనసాగుతాయన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని యువకులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపిఓ



నర్సరీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిఓ లక్ష్మారెడ్డి

**కంది, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని కలివేముల గ్రామంలోని నర్సరీని మండల పంచాయితీ అధికారి సోమవారం పరిశీలించారు. పంచాయితీలో మొక్కల పెంపకంపై ఆరా తీశారు. గ్రామంలోని పల్లె ప్రగతి, వైకుంఠధామం, క్రీడా ప్రాగణం, గ్రామంలోని ఆయా వార్డులను పరిశీలించారు. ఎంపిఓ వెంట పంచాయతీ అధికారి లక్ష్మారెడ్డి ఉన్నారు.

## కంటి వెలుగుపై కందిలో అవగాహన

**కంది, జనవరి 9, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి అధ్యక్షురాలు సరళ హాజరై సమావేశంలో పాల్గొన్న ఆయా గ్రామాల ఎంపిటిసి, సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, డిఇఓ నాంపల్లి రాజేశ్ తదితరులు హాజరయ్యారు.

## భూఖాబ్జాను ఆపాలని జెసికి కాలనివాసుల వినతి



జెయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాంచంద్రారెడ్డి కాలనీవాసులు

**సంగారెడ్డి , జనవరి 9, ప్రభాతవార్త:** రాంచంద్రారెడ్డి నగర్‌లో 403 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వారు ఖాబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపి జెయింట్ కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. జెసి స్పందించి మళ్ళీ సర్వే చేయిస్తామని చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఖాజ్జా చేస్తే ఊరుకోమని పేదల పక్షాన నిలిచి ప్రభుత్వ భూమిని కపాడుతామని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌తో పాటు అశోక్, సురేష్, విజయలక్ష్మి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు



జాతర మహోత్సవంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**సదాశివపేట, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నామన్నారు. గ్రామ సర్పంచ్ బొయిని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, వెల్టూరు గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్‌గౌడ్, కొండాపూర్ రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు చంద్ర శేఖర్, ఏసయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లాగౌడ్ పాల్గొన్నారు.

## నేడు వరసిద్దివినాయక జయంతి ఉత్సవం

### -హాజరుకానున్న ఎంపి, ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:** ఈ నెల 10 తారీఖున మండలంలోని హద్నూర్ గ్రామ శివారులో స్వయంభూవు శ్రీ వరసిద్ధి వినాయక 223వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటి నిర్వాహకులు, బ్రాహ్మణ సంఘం తాలుకా అధ్యక్షులు గణపతి దీక్షితులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పుష్యమాస కృష్ణపక్ష సంకష్టహర చతుర్థి పర్వదినాన జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### అన్నారం సర్వే నెంబర్ 261

# రైతులకు త్వరలో పట్టా పాస్ పుస్తకాలు

### సమగ్ర సర్వేకు సహకరించండి : అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

**గుమ్మడిదల, జనవరి 9, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అన్నారంలో అన్యాక్రాంతమవుతున్న భూములపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. అన్నారం తాజా మాజీ సర్పంచ్ తిరుమల వాసు, రైతుల ఫిర్యాదు మేరకు 261 సర్వే నెంబర్‌లోని 588 ఎకరాల్లో 271 ఎకరాల భూమిని సర్వే చేసి రైతులకు రావాల్సిన 118 ఎకరాలను ఆన్‌లైన్ చేసి పక్కా సర్టిఫికేట్లను అందజేస్తామని, సర్వేకు రైతులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారం గ్రామ పరిధిలోని 261 సర్వే నెంబర్‌లోని 588 ఎకరాల్లో 273 ఎకరాలు భూ పంపిణీ చేయడం జరిగింది. 117 ఎకరాలు రైతులకు 1985లో సర్టిఫికేట్లు అందజేశారు. 45 ఎకరాలు ప్రభుత్వ మిగులు భూమి, 75 ఎకరాలు ఎక్స్ సర్వీస్ మెన్స్‌కు అందజేశారు. 17 ఎకరాలు ఇందిరమ్మ ఇళ్లకు, 8 ఎకరాలు తెలంగాణ కాలనీకి కేటాయించగా 10.5 ఎకరాలు వావిలాల చెరువు శిఖంలో ఉంది. 117 ఎకారాలకు సర్టిఫికేట్లను అందజేసినా ఫోజిషన్లు చూపకపోవడంతో రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ నగేష్, డీపీఓ సురేష్ మోహన్, డీఎల్పీఓ సతీష్‌రెడ్డి, తాహసిల్దార్ సుజాత అన్నారం గ్రామ రైతులతో సోమవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశమయ్యారు. ఇద్దరు సర్వేయర్లతో రెండు రోజుల్లో సర్వే చేయించి సర్వే నివేదికలను కలెక్టర్‌కు అందజేస్తామని, సర్వేకు రైతులు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కోరారు. సర్వే అనంతరం పంచాయతీలోనే మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆన్‌లైన్ చేయించి సర్టిఫికేట్లను రైతు పట్టా పాస్ పుస్తకాలను ఈ నెల 12వ తేదీలోపు అందజేస్తామని హామినిచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన రైతులు ఈ నిర్ణయాన్ని అంగీకరించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అన్నారం గ్రామ రైతులతో ముఖాముఖి మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

### అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు కేటాయించిన కౌంటర్లలో ప్రజలు ఆయా సమస్యలను సంబంధించిన ఆర్జీలను సంబంధిత అధికారులకు అందించారు. ప్రజావాణికి వివిధ సమస్యలపై 79 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, మిగిలినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు స్వయం ఉపాధికి రుణం మంజూరీ, ఉపాధి కల్పించాలని తదితర అంశాలపై ఆర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## కంటి వెలుగు పేదలకు వరం : ఎమ్మెల్యే

**సంగారెడ్డి, జనవరి 9 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణ ఖేడ్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కళ్లు కనబడకుండా ఎవరు ఉండకూడదని ప్రజల కంటి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని అన్నారు. 2018 సంవత్సరం మాదిరిగానే ఈ నెల 18వ తేది నుంచి రెండో దఫా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు. కంటి వెలుగు శిబిరాలు ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేస్తాయని అన్నారు. కంటి వెలుగు క్యాంపులపై విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు ప్రజా ప్రతిని ధులు అన్ని క్యాంపుల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతి క్యాంపులో డాక్టర్లు సమయానికి వచ్చేలా సిద్ధం కావాలని కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబీనా బేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, వైద్యాధికారి రాజేశ్వర్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిది చెక్కులను సోమవారం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా 100 చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల ఎంపీపీ అధ్యక్షులు సంగీత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, ఎంపీటీసీ అంబాజీ, సిర్గాపూర్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు సంజీవరావు, ఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**అల్లాదుర్గం, జనవరి 9, ప్రభాతవార్త:** అల్లాదుర్గం తాహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం క్యాలెండర్ ను తాహసిల్దార్ తులసిరాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో కనిపించకుండా అభివృద్ధి ఫలాలకు ఆమడ దూరంలో ఉండే బంజారా గిరిజన ప్రాంతాలు ఈ ప్రస్తుత కాలంలో కొన్ని కొన్ని కార్యక్రమాలను చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నామంటే రాణా ప్రతాప్ సింగ్, సేవాలాల్ మహారాజ్, రామ రావ్ మహరాజ్ యొక్క కృషితోనే సాధ్యమైందని అన్నారు. బంజార యువత వారిని ఆదర్శంగా తీసుకొని, బంజారా జాతిని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి రంజనాయక్ మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అందించినందుకు ముఖ్యమంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం తాహసిల్దార్ తులసిరాం, శంకరంపేట్ డివిజన్ అధ్యక్షులు కే లక్ష్మణ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి రంజ నాయక్, అల్లాదుర్గం సర్పంచ్ అంజి యాదవ్, అర్జున్, గురునాథ్, ప్రకాష్, నామ్య, విఠల్, రాజు, సుధాకర్, బేబీ, శంకర్, మోహన్, రాథోడ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఉత్తరపల్లి వాసులకు దళిత బంధు పథకం

**కంది, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తర్‌పల్లి గ్రామానికి చెందిన ఇరువురు లబ్ధిదారులకు దళిత బంధు పథకంలో కూరగాయల పందిరి సాగు కొరకు అవసరమగు సమాగ్రిని సోమవారం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బేగరి ప్రేమ్‌కుమార్, మాదిగ వినోద్‌లకు 1.32 గుంటల భూమిలో కూరగాయలను సాగు చేసుకునేందుకు పథకంలో ఇన్‌పుట్స్ సమాగ్రి మల్చింగ్ షీట్ తదితరాలను గ్రామ సర్పంచ్ తొగర్‌పల్లి బాలయ్య అందచేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి శైలజ, రవికుమార్ పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించండి

### అదనపు కలెక్టర్ రాజర్షి షా

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త:** జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా పరిశ్రమల ప్రతినిధులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా జిల్లాలోని క్లస్టర్ 3, 4 లో గల వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత సిఎస్ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీస్ యాక్ట్ మేరకు సిఎస్ఆర్ నిధులను అందించి చేయూత నివ్వాలన్నారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో జిల్లాకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాల్లో వచ్చిన ప్రాఫిట్, సిఎస్ఆర్ క్రింద జిల్లాలో, జిల్లాల బయట, రాష్ట్రంలో, రాష్ట్రం బయట వెచ్చించిన నిధులకు సంబంధించి సరియైన సమాచారం, సంతకంతో కూడిన కాపీలను సంబంధిత పర్యవేక్షక కమిటీ అధికారులకు అందించాలని సూచించారు. టర్న్ ఓవర్ ప్రాఫిట్ లో రెండు శాతం సిఎస్ఆర్ కింద నిధులనను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలని తెలిపారు. కంపెనీ యాక్ట్, సిఎస్ఆర్ గైడ్లెన్స్ విధిగా పాటించాలని కోరారు. ఈ సమీక్షలో సిపిఓ మనోహర్, జిల్లాలోని క్లస్టర్ 3 లో గల గణపతి షుగర్స్ లిమిటెడ్, వరుణ్ బేవరేజెస్ లిమిటెడ్, రిట్టిజ్ ఇండియా లిమిటెడ్, ఎన్సీఎల్ వేఖా ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ టైర్స్ లిమిటెడ్, అరబిందో ఫార్మా, ఎంఎస్ఎన్, లాబరేటర్స్, ల్యామ్ టివి లిమిటెడ్, కోవలెంట్ ల్యాబరేటరీస్, హానర్ లాంచ్ లిమిటెడ్ యూనిట్-5, అరబిందో ఫార్మా యూనిట్ 1 అండ్ 9, ఎన్సీఎల్ లిమిటెడ్, ఏ బి ఇన్ బేవ్, ఎస్బి ఆర్గానిక్స్ లిమెటెడ్, ఎస్బి హెల్త్ కేర్, క్టస్టర్ఊ 4 లోని అస్సాం కార్డమ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్న, ప్రాక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, క్రోమా లేబరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటేడ్, మహీంద్రా కెమికల్స్ ప్రైవేట్ లిమిటేడ్, హితేష్ కెమికల్స్ అండ్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీకాన్ లిమిటెడ్ ఫేజ్-2, సువెన్ ఫార్మసిటికల్స్ లిమిటెడ్, నిక్లినో ఇండియా ప్రైవేట్ లిమటెడ్, కిర్బి, మాధవ్ అండ్ ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు, సిఎస్ఆర్ నిధుల పర్యవేక్షణ కమిటీలోని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాజర్షి షా, సమావేశానికి హాజరైన సంబంధిత అధికారులు



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## 119 మందికి కోటి 19లక్షల చెక్కుల పంపిణీ

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ముంగి గ్రామ శివారులో (గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డులో)ని ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 119 మంది లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరు కాగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు లబ్దిదారులకు 1 కోటి 19లక్షల 13వేల 804 రూపాయల చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ది పనులు చేపట్టడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ భారతదేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఆర్‌డిఓ రమేశ్‌బాబు, ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, వైస్ ఎంపిపి గౌసోద్దిన్, జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, మాజీ జడ్పీటిసి బ్యాత చంద్రప్ప, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు మఠం శివుస్వామి, పడకంటి వెంకట్, పాండురం గారెడ్డి, బస్వరాజ్‌పాటిల్, రత్నం, ఇజ్రాయిల్ బాబి పాల్గొన్నారు.

## నేడు సిద్దివినాయక ఆలయంలో అంగారక చతుర్థి

### -ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ వినయ్‌కుమార్



ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తారీఖున మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్ధివినాయక ఆలయంలో నిర్వహించే అంగారక సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఉత్సవ కమిటి చేపడుతున్న ఏర్పాట్లను హద్నూర్ ఎస్ వినయ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. ప్రతి మాసంలో పూర్ణిమ అనంతరం మూడు రోజులకు వచ్చే రోజును సంకష్టహర చతుర్థిగా, మంగళవారం వచ్చే చతుర్థిని అంగారక సంకష్టహర చతుర్థిగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. మంగళవారం వచ్చు అంగారక చతుర్థి పర్వదినం రోజున ఆలయానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. ఆలయానికి 1 లక్షకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ఆలయానికి వచ్చిన భక్తులకు దైవదర్శనానికి ఇబ్బందులు కల్గకుండా క్యూలైన్ల ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## మహిళా సంఘాలకు ఉపాధి కల్పన

### మంచిర్యాల జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్



లబ్ధిదారుల వ్యాపారంను పరిశీలిస్తున్న మంచిర్యాల జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్

**అల్లాదుర్గం, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించడం కోసం శ్రీనిధి మహిళా సంఘాల బ్యాంకు అనుసంధానంతో మండలంలోని మహిళలకు నూతన రుణాలను అందించడం కోసం ప్రభుత్వం వెసలవాటు కల్పించిందని ఏపియం నాగరాజు అన్నారు. మహిళ సంఘాలలోని సభ్యులు కొత్త వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రభుత్వం తరుపున బ్యాంకుల ద్వారా, గ్రామ సంఘం నిధులు శ్రీనిధి రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి స్వశక్తితో అభివృద్ధి చెందడానికి కొత్త వ్యాపారాలు చేసుకునే వెసలుబాటులో భాగంగా మన మండలంలో 171 కొత్త రుణాలు అందించినట్లుగా ఏపియం నాగరాజు పేర్కొన్నారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు వ్యాపారం సద్వినియోగం చేస్తున్నారా లేదా, వాటిని మంచిర్యాల జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్ తనిఖీ చేసిన అనంతరం మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. ముందు ముందు కొత్త వ్యాపారాల ప్రారంభిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్, ఏపీఎం నాగరాజు, సీసీలు, ఆబేద్ సత్యనారాయణ, బేతయ్య, బాబురావు, దుర్గయ్య, గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ గూడెం మధుసూదన్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:** పటాన్‌చరు మండలం పోచారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ గూడెం మధుసూదన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ కోడూరి బిక్షపతి, తలారి బిక్షపతి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



పోచారం మల్లన్న జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ గూడెం మధుసూదన్‌రెడ్డి